1 EXT.DARK SCREEN - DAY/NIGHT : PROLOGUE 1

***VERSE1 (FADE IN)***

***moral law is to be found everywhere....yet it is a secret! - Confucianism DM12***

MOMENTS OF DARK SCREEN.... EXPANDING GALACTIC IMAGES.....ZOOM ONTO THE SOLAR SYSTEM AND PLANET EARTH'S TWILIGHT.

**VERSE2 (FADE IN)**

**I am nothing but a seed of light....**

SOUND CUT TO:
VILLAGE HOME

2 INT. VILLAGE HOME RUSTY - DAY : SOUL SEARCHING / TITLES 2

Sounds of metal latches, unlocked.

CAMERA ON FLOOR AS MITHRA'S SHADOW CREEPS IN, SLOW PAN AROUND THE RUSTED HOUSE, P.O.V FOLLOW FOOTSTEPS, ARTISTIC SPIRITUAL PAINTINGS ON THE WALL, REFLECTION ON DASARADH PORTRAIT.

Voices from childhood as Mithra walks by retrospecting....

**CHILD MITHRA (V.O.)**

తాతయ్యా?

**DASARADH (V.O.)**

(sleepy)

ఊం

**CHILD MITHRA (V.O.)**

దేవుడెక్కడున్నాడు ?

**DASARADH (V.O.)**

పైన ఆకాశంలో

**CHILD MITHRA (V.O.)**

ఏప్పూడూ అక్కడే వుంటాడా? కిందకు రాడా ?

(CONTINUED)

2 CONTINUED: 2

**DASARADH (V.O.)**
ఊహుం. మనమే అక్కడకెళ్తాం

**CHILD MITHRA (V.O.)**
ఎప్పుడెళ్తున్నాం?

DASARADH
నీకు వందేళ్ళొచ్చినప్పుడు

**CHILD MITHRA (V.O.)**
బుయ్య్ అంటూ విమానంలో వెళ్తామా?

**DASARADH (V.O.)**
ఊహుం

A moment of silence, follow through the rubble and family portraits on the wall.

**CHILD MITHRA (V.O.)**
దేవుడెలా ఉంటాడు తాతయ్యా?

**DASARADH (V.O.)**
**(Deep sigh)**
ఆ ప్రశ్న నేను మాతాతనడిగి అరవై ఏళ్ళయింది, ఇంకా జవాబు
దొరకలేదు

A long pause.

**DASARADH (V.O.)(cont'd)**
సరే, మా తాత నాకేం చెప్పాడో అదే నీకు చెప్తా విను! దేవుడు
ఒక రూపంలో ఉండడు నాన్న, కనిపించే ప్రతి
వస్తువులోనూ కదిలే ప్రతి ప్రాణిలోనూ ఉంటాడు

FOLLOW CAMERA ON RUSTED TABLE FAN, KEROSINE LAMP ETC.

**CHILD MITHRA (V.O.)**
అయితే దేవుడు ఆ లాంతరులో ఉన్నాడా?

(Superpose real converse as Mithra closes to the Swing).

(CONTINUED)

2 CONTINUED: (2) 2

**DASARADH (V.O.)**
ఉన్నాడు

**CHILD MITHRA (V.O.)**
ఆ చందమామలో **?**

**DASARADH (V.O.)**
ఉన్నాడు

**CHILD MITHRA (V.O.)**
ఆ బలూన్ లో**?**

**DASARADH (V.O.)**
**(Tired)**
ఉన్నాడు

**CHILD MITHRA (V.O.)**
మరి నాకు కనిపించట్లేదే**?**

**DASARADH (V.O.)**
పెద్దయ్యాక కనిపిస్తాడులే, బజ్జో!

Silence.

**CHILD MITHRA (V.O.)**
తాతయ్యా **?**

**DASARADH (V.O.)**
**(Annoyed)**
ఊం!

**CHILD MITHRA (V.O.)**
మీ తాతెక్కడున్నాడు**?**

**DASARADH (V.O.)**
పైన దేవుడు దగ్గర

(CONTINUED)

**CHILD MITHRA (V.O.)**

ఇప్పుడే కదా దేవుడు బలూన్ లో ఉన్నాడన్నావ్, మీ తాత
కూడా ఆ బలూన్ లోనే ఉంటాడు

**DASARADH (V.O.)**

**(irritated)**

అబ్బా, నీ ప్రశ్నతో రాత్రికి రాత్రి నన్ను తీర్థ యాత్రకి
పంపిచ్చేట్టున్నావ్ కదరా, పొద్దున్నే లేచి మా తాతని ఆ
దేవుడ్ని ఇద్దర్నీ తోలుకొస్తా పడుకో!

Sound Jerk as a metal candle holder rolls off Mithra's feet and halts in front of a broken standing mirror.

A HERD OF BULLOCKS PASS BYE AS AN OLD MAN STOPS AT THE FRONT DOOR PEEKING INSIDE.

CAMERA ON THE DISTORTED MIRROR REVEALING MITHRA'S PAINTED FACE.

DISSOLVE TO B&W:
STANDING MIRROR

3 INT. VILLAGE HOME - DAY : LIVELY HOME 3

MIRROR VIEW OF THE LIVELY HOME AS A SWELLING BALLOON FILLS THE FIELD. CHILD MITHRA IS HOLDING A PINK 'PEECHU MITAI' AND LOOKING KEEN AT VALLI WHO IS TEDIOUSLY BLOWING THE BALLOON.

**CHILD MITHRA**

**(chants with a needle)**

దేవుడా, దేవుడా, దేవుడా

Mithra pokes the balloon bursting on Valli's face.

**VALLI**

**(crying)**

అమ్మా! చూడే, వీడు మళ్ళీ బలూన్ పగలగొట్టాడు

Mithra flees.

3 CONTINUED: 3

**SAVITHRI**

(from kitchen)

రేయ్! నేనొచ్చానంటే పిర్రలు పగులుతాయ్! వచ్చి ఆము తినండిద్దరూ

**CHILD MITHRA**

బలూన్ లో స్వామి ఉన్నాడని చెప్పాడు తాతయ్య, అందుకే పగుల గొట్టా

**VALLI**

చంపేస్తె నిన్నూ!

3a EXT. VILLAGE STREET - DAY : RUNNING AWAY 3a

Valli chases Mithra out through the door as Mithra makes a clown face and runs onto the street. Unable to run with a heavy ghagra, Valli turns back disappointed. Mithra picks up ice from a ‘bandi’.

CUT TO: MITHRA

4 EXT. VILLAGE RACHABANDA - DAY : THE RIVALRY 4

Mithra pushes through the crowd at ‘racha banda’ and settles on DASARADH’s lap. DASARADH is attentive to crowd.

**PEDDA1**

(clears throat, commanding)

కాసేపు సణుగుడాపి విషయానికొద్దామా?

Crowd calms down. Mithra notice Kota Giri lurking at him like an owl, Loki is chewing a ‘vepa pulla’.

**PEDDA1 (cont’d)**

మూడు పల్లెల పెద్దలమూ కలిసి పంచాయతీ ఎన్నికల గురించి ఒక నిర్ణయానికొచ్చాం, ఈసారి కూడా దశరధ్ నాయుడు గారినే ప్రెసిడెంట్ గా కొనసాగాలని కోరుకుంటున్నాం. ఇక సొసైటీ ఎన్నికల విషయానికొస్తే ఒక్కో పల్లె తరపునా.... (interrupted)

(CONTINUED)

4 CONTINUED: 4

KOTAGIRI

(gets up)

ఏంటండే ఇంకా మీ ముసలి పెద్దలంతా కూసుని
కోరుకునేదీ? పాతికెళ్ళుగా మీ ఊరోళ్ళు పోటీలేకుండా
ఏలింది చాలదా? ఈసారి కూడా లిబ్బేనా మాకు?

Kota Giri throws the kanduva amidst a bunch of screaming supporters.

LOKI

(sarcastic, vepapulla)

ఏరా? పొద్దున పొద్దున గంజా కొట్టొచ్చి మాటాడుతున్నవేటి?

KOTAGIRI

నువ్వు ముయ్యరా! అసలీ పంచాయితీలో మెజారిటీ మా
జాతోల్లదే, ఏమనుకుంటున్నారో!

LOKI

మద్దెలో జాతి కూతలెందుకురా కోతి నాయాలా! ముందు నీ
పెత్తనమెంతో మాటాడు

Loki looks at DASARADH and mellows down.

KOTAGIRI FOLLOWER1

(blunt and funny accent)

యామన్నా చెప్పుకోండయ్యా, ఈ టరంలో పెసిడెంటు మా
కొటగిరి నాయిడే! ఇన్నేళ్ళు మేమేలెట్టుకోని మీకు సపోటా
జేసినట్టే మీరు గూడా మాకు సపోటా జెయ్యండిప్పుడు! ఏ
నాకొడుకైనా మద్దెలో పోటీ గీటీ అని దిగిండో,
సడుగులిరిగిపోతాయ్ సెప్తన్నా!

Loki holds a cross beam and kicks the talker on the chest.

LOKI

ఎవడికిరా నువ్వు సడుగులిరగ్గొట్టేది అడ్డగాడిదా? వీళ్ళలో
ఎవుడ్రా నీకు కోడుకు, ఓసారేలెత్తి చూపీ! పౌరుషమంతా నీ
పెళ్ళాం బిడ్డల్ని పోషించడంలో చూపరా సోంబేరెదవా

(CONTINUED)

4 CONTINUED: (2) 4

A fight breaks between the two groups. Mithra is captivated by the action. Peace keepers try to pull them apart.

**DASARADH**

(yells)

లోకీ!

Kesava pulls Loki away.

**KESAVA**

(whispers)

పెంట మీద రాళ్ళేస్తావేంట్రా బుద్ధి లేకుండా?

Loki is furious, Dasaradh gets up, people calm down.

**DASARADH**

మన గ్రామంలో ఇంతవరకూ లేని ఎన్నికల అధ్యాయం నాతో
మొదలవడం ఇష్టం లేదు. పోటీ నుంచి నేనే తప్పుకుంటున్నా

O.S pan/dolly as DASARADH walks through the mumbling crowd. Loki and Kesava are surprised.

**KESAVA**

నాన్నా

Loki follows pleading as DASARADH holds Mithra's hand and walks away.

**LOKI**

ఏంటి పెద్దయ్యా ఇది, గంజాయమ్ముకునే పోరంబోకి మాటలు
పట్టించుకుంటావేంటి పెద్దయ్యా నువ్వు, తిప్పి కొడితే
వందోట్లు రాలవాడి బతుక్కి, నా మాటిని తిరుగు పెద్దయా,
పెద్దయ్యా!

Dasaradh looks determined.

**DASARADH**

కేశవని తీసుకుని ఇంటికిరా

(CONTINUED)

KOTA GIRI

(provocative)

ఆయనట్టా దానం చేసి పోకున్నా, పోటీ చేసి గెలిచే సత్తా ఉందయ్యామాకో!

Kotagiri lights cigarette, looking at Dasaradh walking away.

GENTLEMAN1

నోర్మూయ్! పాతికేళ్ళుగా పంచాయితిని నడిపిన మనిషికిచ్చే మర్యాదంట్రా ఇది?

KOTA GIRI

ఆయన నడకేదీ మా యాపారరాల్లో గనిపీలేదే గంగ మామా!

Crowd lifts Kota Giri with chants.

CROWD

పంచాయితి ప్రెసిడెంటు కోటగిరి నాయుడు జిందాబాద్

Mithra looks back from afar holding Dasaradh's hand.

LOKI

(walking past procession)

దొంగ సారా కాసే బోకి నాయుడు తప్ప ఇంకో నాయకుడు లేడ్రా మీ ఊర్లో?

Kota Giri grabs Loki by the collar.

KOTA GIRI

పోరా, అక్కడ మీ ఏనుగే తోక ముడిసి తోండం పరిసి కూసుంది, మద్దెలో నువ్వెంత ఆ తోకలో ఈకవి

Kota Giri pulls out a hair and makes an insulting gesture at Loki.

KESAVA

రేయ్ కోటగిరీ

Kota Giri looks around.

(CONTINUED)

4 CONTINUED: (4) 4

**Kesava (cont'd)**

(firm)

నువ్వెంతగా పోటీపడి పొగరు చూపాలంటే నేను
నుంచుంటా దమ్ముంటే తలబడు! నీలాటోడు పోటీ లేకుండా
గెలవడం గ్రామానికే సిగ్గుచేటు

Loki feels the glare, supporters chant for Kesava.

**SUPPORTERS**

కేశవులు జిందాబాద్! కేశవులు జిందాబాద్!

Kota Giri looks at Loki.

**KOTAGIRI**

(warning tone)

నుంచో! కానీ ప్రచారానికంటూ నా పొలిమేర దాటి నీడ
వాలిందో, నా పెళ్ళాం గర్భం మీదొట్రా , నీడా శాల్తీ
ఒకటైపోతాయ్!

Kota Giri folds his tongue and makes a warning gesture.

**LOKI**

□!సలాం వరసలాపి ముందు నీ పెళ్ళాం ఓటు
సంపాయించుకోరా వాగుడు గాయ్!

WIDE POV AS BOTH GROUPS PART WITH GRUDGE, H.S.

SOUND CUT TO:
SWIRLING MUG

5 INT. VILLAGE HOME - DAY : COLOR OF POLITICS 5

DASARADH furiously picks up a towel.

**DASARADH**

బీ కాం లు ఎం కాం లు చదిపింది కొమ్ములు చివురుతూ
రౌడీల్తో తలపడడానికంట్రా?

DASARADH walks towards the swing.

(CONTINUED)

**DASARADH (cont'd)**

**(angry)**

ఉద్యోగం వదిలి రాజకీయం చేస్తాడంట ఉద్ధండుడు!
గూండాలతో తలపడిన ప్రతివాడు ఇంకో గూండా అవడం
తప్ప సాధించేమీ లేదు.

Loki, Kesava and Bhasha are standing humble amidst supporters.

**LOKI**

మీరింతవరకు చేసిన రాజకీయాన్ని రౌడీతనం అనలేం గద
పెద్దయ్యా

**DASARADH**

నువ్వు ముయ్! **(points to Bhasha)** ఇప్పటికే రెండుసార్లు
జైలుకెళ్ళి, ఇంకో ఖైదీసెంటేసుకొచ్చావ్. మీరంతా వుమ్మడిగా
చెయ్యబోయేది రౌడీ ఇజం కాక రాజకీయం అవుతుందట్రా?

**LOKI**

కత్తి మెడమీదకొచ్చినప్పుడు కత్తితో ఎదుర్కోవడం తప్పు
గాదు పెద్దయ్యా

**DASARADH**

**(lying down)**

ఏడ్సావు నువ్వూ నీ ఎదవ సందేశం

Dasaradh settles on the swing, Loki remains silent, Mithra and Savithri peek in from kitchen

**DASARADH (cont'd)**

**(dense)**

ఆ రోజుకీ ఈ రోజుకీ రాజకీయం రంగు మారింది కాబట్టే
కడిగి పారేశాను! కడుక్కొచ్చిన రెండు నిమిషాలకే
కొంపలో ఇంకో పెద్దాయన పూసుకొచ్చాడు! వెళ్ళి పట్టంకట్టి
వూరేగండందరూ!

Kesava walks to Dasaradh and kneels with humility.

5 CONTINUED: (2) 5

**KESAVA**

నీలాంటోళ్ళు రోజు కొక్కరు కడిగేసుకోబట్టే రాజకీయం
రంగు మారిపోతోంది నాన్న

**DASARADH**

(angry)

ఇప్పుడు మీరెళ్ళి కత్తులు దూసి బాంబులేసి తిరగ
మారుత్తారా బాబూ?

**LOKI**

ఊరంతా మన కుటుంబాన్ని నమ్ముంది పెద్దయ్యా

**DASARADH**

మీ కుటుంబాలెవర్ని నమ్ముకుంటాయ్ రా? ఆ మదపుటేనుగు
పెనకుండే వంద కుక్కలు చాలు, ఊరు మొత్తాన్ని
పడుకోపెట్టడానికి **(resigning hand signs)**.

Dasaradh turns away in frustration, Kesava and Loki disperse with supporters. Savithri signals Mithra to go to DASARADH who runs and crawls on Dasaradh's torso.

SOUND CUT TO:
CAMPAIGN
PROCESSION

6 EXT. VILLAGE POLIMERA - DUSK : THE ATTACK 6

CAMERA TIGHT-HANDS ON PALAKA, WHISTLES & MIKE REVEALING CAMPAIGN PROCESSION. WIDE DUSKY GROUND LEVEL VIEW AMIDST VAST PADDY FIELDS. KOTA GIRI AND HIS PEOPLE RISE THROUGH THE FIELDS AND GATHER IN FRONT OF THE PROCESSION. LONG SILHOUETTE 'KAGEMUSHA' SHOT AS BOTH THE GROUPS STAND OFF FACING EACH OTHER.

FREEZE CUTS: COUNTRY BOMB, CLASHING CROWD, KOTA GIRI STABBING KESAVA AND RUNNING AWAY,TIME LAPSE ECLIPSE, DAY-NIGHT.

SOUND CUT TO:
ROPE & FINGERS

7 INT. HOME - NIGHT : TRAGEDY 7

As Dasaradh sing lying on the swing, Mithra is playing the tangle-untangle with a rope between his little finger, Valli is on Dasaradh's lap holding a glass of milk.

**DASARADH (V.O./LIVE)**

ఖగరాజు నీ ఆనతి విని, వేగా చనలేడు, గగనానికి ఇలకూ
బ[illegible] దూరంబసినాడు, జగమేలే పరమాత్మా ఎవరితో
మొరలిడుదూ, ఒగి బోధలజేసెడి వారలు గారే,
ఇటులుండిరే, నీ నగుమోము గనలేనీ

TIGHT SHOTS OF EVENING 'DEEPAM' RITUALS, POURING OIL, LIGHTING VATHI, SNAPPING HANDS, BOWING LIGHT, KUMKUMA, DASARADH'S JAWS AND VOCALS WHILE SINGING.

DASARADH is interrupted at the sight of people carrying a dead body onto the hallway, gets off the swing and stands expressionless for a moment. Kesava's body is laid on the floor, Loki looks bloody and helpless.

**LOKI**

(dense)

దేవతల గుడీలో పీనుగ రాలింది పెద్దయ్యా?

A moment of silence in the room, Valli drops the milk glass with a loud cry, Savithri rushes out, Mithra cries as DASARADH takes Kesava's head by both hands and tucks against chest.

**DASARADH**

(in agony)

కేశవా.... కేశవా... కేశవా!

Loki looks dis-posessed and numb.

**DASARADH (cont'd)**

(cry)

మమ్మల్నిలా దండించావేంట్రా భగవంతుడా, ఈ ఘోరాన్నెలా
భరించంరా తండ్రీ!

(CONTINUED)

7 CONTINUED: 7

**DASARADH (cont'd)**

(looking at Loki)

ఆ చెత్తేదో నేనే మోసి సచ్చుండేవాడ్ని, నా మట్టి పాలై పొయ్యిందే
మట్టి పాలు చేశానే, అయ్యో! అయ్యో!

Loki walks back into the shades through the crowd, picks up a 'gunapam' and keeps walking out through the shady hallway. Bhasha and other villagers follow him. Mithra stops crying, gets up and follows Loki behind the crowd.

CUT TO: JEEP ON DIRT ROAD

8 EXT. REMOTE SOIL ROAD - NIGHT : REVENGE 8

RACING JEEP ON BARREN DIRT ROAD. KOTA'S PREGNANT WIFE IS HOLDING HER BELLY TIGHT ON A BUMPY RIDE.

**KOTA GIRI WIFE**

(crying)

కాస్త నెమ్మళంగా తోలవయ్యా, దార్లోనే పురుడు పోయేటట్టుంది

**KOTA GIRI**

(turns in panic)

పోతే మళ్ళీ పోసుకోవచ్చులేవే, ఇప్పుడు నీ పురుడు
చూసుకుంటే మొగుడుతో సహా మొత్తం పోతాం!

**KOTA GIRI WIFE**

(with accent)

ఆ బెదురు ఖూనీలు చేసే ముందుండాలి మనిషికి

Kota Giri slaps and warns her not to talk. She holds her mouth tight. A wooden log pierces through the windshield at a turn. Jeep hits a curb and rolls over. Loki and his people attack the Jeep at once and chase Kota Giri out into the fields.

Loki approaches Kotagiri and plants the gunapam from behind. Kota Giri falls into an open well amidst the paddy field. Top zoom onto the well as KotaGiri drowns. Loki watches the body float with air bubbles and turns towards the fighting crowd.

(CONTINUED)

8 CONTINUED: 8

The jeep is set on fire as Kota Giri's wife beg for mercy from Bhasha, Loki walk through the mud and approach the flames, Kota Giri's wife grab Loki's feet.

**KOTA'S WIFE**

(begging)

చచ్చి నీ కడపున పుడ్తాను, నా పసిబిడ్డల్ని వదిలిపెట్టు స్వామీ!
ఆడ్ని కట్టుకున్న పాపం తప్ప వేరే పాపం ఎరుగను సామీ!
నా పొట్టలో ఇత్తనం ఏ పాపం ఎరుగదు సామీ, పాలుగారే
పసోళ్ళయ్యా, పొలాలొద్దు పశువులొద్దు దూరంగా పొయ్యి
కూలిజేసుకోని బతుకుతామయ్యా, అయ్యా పిడికెడు జాలి
చూపండయ్యా!

TIGHT ZOOM ONTO LOKI FEELING GRACEFUL AT THE PLEA, MITHRA IS STANDING WITH BHASHA LOOKING CURIOUS AND SCARED AT LOKI.

**LOKI**

భాషె, పసోడ్నొదిలెయ్!

**BHASHA**

పెద్దయ్యాక పగతో శత్రువవుతాడన్నా

**LOKI**

ఈ రోజు పసోడే కదా వదిలెయ్!

Bhasha lets the child go, the lady bows with gratitude, grabs her kids and runs across the fields into the oblivion.

LOOK UP SHOT ON LOKI IN FRONT OF THE FIERY FLAMES, MITHRA WALKS CLOSE AND HOLDS HIS HAND, LOKI PULLS HIM CLOSE AND STANDS IN SILHOUETTE LIKA A GUARDIAN ANGEL.

SOUND CUT TO :
BURRA KATHA

9 *INT/EXT. MULTIPLE - DAY/NIGHT : THEME SONG* 9

Burra kadha on stage.

(*'Prema annadi neelo unnadanna' adaptation from tatva saram'*

Lyric in works:

(CONTINUED)

9 CONTINUED: 9

సిప్పులు సివురై పోయే, అనలం బ్రహ్మం ఆయే

కండలు మట్టై పోయే, కర్మం సివృత మాయే

పయనమే....

నీ పయనమే ఆ గమ్యం కన్నా మిన్నా పదరా అన్నా

ఈ జీవమే పై స్వర్గం కన్నా మిన్నా ఎరుగర అన్నా

వేదమన్నది నీలో ఉన్నదన్నా, లోని వేదము దెలిసి నీవూ దారి జూడ రన్నా

ప్రేమ అన్నది నీలో ఉన్నదన్నా, లోని ప్రేమను పంచి నీవూ ముక్తి చెందు రన్నా)

CUT TO: LOKI AND CROWD

10 INT. VILLAGE HOME - DAY : THE GUARDIAN SON 10

LONG SHOT OF LOKI WALKING THROUGH THE HALLWAY ALONG WITH SUPPORTERS, MITHRA AND VALLI SITTING SIDE BY SIDE LOOKING AT DASARADH ON DEATH BED, MITHRA STRUGGLING TO UNTANGLE THE ROPE.

**MITHRA**

తాతయ్య కూడా చచ్చిపోతాడా?

**VALLI**

(shuts mouth)

ష్!

Loki enters and sits next to DASARADH on bed.

**LOKI**

ఆపరేషన్ చెయ్యించుకో పెద్దయ్యా, టౌన్ కెళ్దాం

Dasaradh remains silent and unresponsive.

**DASARADH**

(gushing)

నా కుటుంబాన్ని దిక్కు లేకుండా చేశాడు దేవుడు!

(CONTINUED)

10 CONTINUED: 10

**LOKI**

నీ కోడుకులా బతుకుతున్నా. నేనున్నంతవరకు ఆ
మాటనొద్దు పెద్దయ్యా.

**DASARADH**

(dense and teary)

ఆ! గాయం పచ్చిగా ఉన్నప్పుడు పగవాడు కూడా
జాలి చూపుతాడులే పోరా. కాలం కొలిమిలో ఈ జాలీ దయా
అన్నీ మంచు ముద్దల్లా కరిగిపోతాయ్!

A moment of silence, Valli comes up to Loki who picks her up and holds Mithra by hand to walk out, Dasaradh sees Loki's reflection on Kesava's photo.

**DASARADH (cont'd)**

లోకీ! కొడుకులా కాదు. నా కొడుకువే అయిపోరా!

Running tears in Dasaradh eyes, Loki is surprised.

**DASARADH (cont'd)**

నిన్ను దత్తు చేసుకుంటాను నా కోడల్ని పెళ్ళి చేసుకో!

A moment dead silence, zoom onto Valli sliding down from Loki's shoulder, Savithri opens eyes lying down on bed, Valli walks towards the door, Mithra quits on untangling the rope.

ZOOM ONTO LOKI STAND SPEECHLESS.

**LOKI**

పూజకొచ్చిన భక్తుడ్ని. పూజార్ని చేసి దండిస్తున్నావు
పెద్దయ్యా?

Dasaradh remains indifferent to Loki's concern.

**DASARADH (O.S.)**

రక్తానికి రక్తం గుండెకు గుండే వైద్యమైతే. తెగిన
బంధానికి మారు బంధమే వైద్యం

Valli pushes the saline stand on the floor as Loki and people stand surprised by the decision.

CUT TO: PORTRAIT

11 INT. VILLAGE HOME - NIGHT : THE CENTRAL ISSUE 11

*CAMERA TILT DOWN FROM DASARADH AND KESAVA'S PORTRAIT ZOOMING ONTO THE FLIPPING PHOTO ALBUM ON VALLI'S LAP VALLI.*

*Valli closes eyes looking at Loki and Savithri's marriage photos, closes both her ears annoyed by a newborn cry.*

*NEW BORN (OS)*
*(new born crying)*

*A MIDWIFE HANDS OVER THE BABY TO LOKI, WIPES SAVITHRI'S FACE WITH WET TOWEL, MITHRA LURKING CURIOUS.*

*Follow Mithra's feet running towards Valli, sits in front and* lifts her head up.

*CHILD MITHRA*
*అక్కా, అక్కా వచ్చి బుడ్డిబాబుని చూడు*

Valli does not respond. Mithra shakes her up.

*MITHRA*
*అక్కా, అక్కా ఇటు చూడు*

*VALLI*
*(detests, pushes)*
*చీ పోరా! వాడు నా తమ్ముడు కాదో!*

*Mithra hits the floor and cries looking shocked, Valli turns to the album and tear off Loki's images one by one.*

*TILT UP ON LOKI STANDING BY THE DOOR, OBSERVING.*

Valli throws the torn images at Loki with disgust and disdain, climbs the swing and looks furious at Loki. Loki picks up Mithra and walks out of the room shutting the door.

CUT TO: SAVITHRI

*MIDWIFE HELP SAVITHRI SIT UPRIGHT AND HANDS OVER THE BABY.*

Loki sit next to Savithri holding Mithra, thinks for a moment.

(CONTINUED)

11 CONTINUED: 11

LOKI
మనం ఈ ఊరొదిలి టౌనుకెళ్ళడం మంచిదనిపిస్తోంది సావిత్రి

Zoom onto Savithri as she looks understandable, caressing the newborn, notice Valli looking at her with anger. (Trans Valli running)

SOUND CUT TO:
VALLI SCREAMING

12 INT. VILLAGE HOME / RUGGED - DAY : SIGNATURE 12

Valli runs away from Loki yelling and screaming as Loki tries to control, Mithra looks curious standing at the door.

VALLI
నేను రాను, నేను రాను, నేనిక్కడే ఉంటా, మీరంతా
వెళ్ళిపొండి

Loki grabs her, holds tight against shoulder, walks out as she flutters crying.

LOKI
ఆర్నెల్లు టౌన్ లో ఉండి మళ్ళీ వద్దాం రామ్మ, నా మాటిను
తల్లీ

**VALLI**
నేను రాను, నన్నొదులూ, నేనిక్కడే ఉంటా
నాకెవరూ వద్దూ

Mithra, Bhasha and Savithri with the newborn are standing outside by the loaded jeep. Just as Loki steps out of the door, Valli throws the candle at the standing mirror.

A FLASH INSERT OF MITHRA'S CURRENT IMAGE STANDING IN FRONT OF THE MIRROR, CAMERA ZOOM ONTO THE BROKEN MIRROR REFLECTING MITHRA'S PANT FACE AS THE DOOR SHUTS, MITHRA WALKS, SITS IN THE ROCKING CHAIR LOOKING AT THE UN-TICKING CLOCK.

SOUND CUT TO:
TRAIN

13 EXT. RAILWAY STATION - DAY : LOKI 13

PEOPLE GETTING OFF TRAIN.

Bangaru Naidu gets off following Chebrolu & Narsing. Narsing opens an umbrella as Chebrolu carries a heavy suitcase. A sizable crowd run opposing Bangaru with whistles and garlands, Bangaru glows in excitement.

**BANGARU**

ఇదేంట్రా? జనతా అంతా ఒక్క సారిగా ఇరుసుకు
పడుతోంది? నాకే దెలీకుండేదైనా గనకార్యం జేశానేంటీ?

**CHEBROLU**

మీరు యూత్ పెసిడెంట్ అయ్ పొయ్ ఇయ్యాల్తో
పాతికేళ్ళయ్యిందిగద బావా, ఆమాత్రం గుర్తెట్టుకోరేటిజనాలు?

**BANGARU**

ఒ□ో, మర్సిపోయాన్రో!

Bangaru stands greeting the crowd.

**NARSING**

బాగా సేరిసి గూడా బోయారు, సింగిల్ **election**
గెల్వకుండా!

People rush past roughing up Bangaru in the huddle, march towards Loki dragging Bangaru and his followers along.

**CROWD**

**(loud and rhythmic)**

జిందాబాద్ జిందాబాద్ రైతు రాజు జిందాబాద్!
జిందాబాద్ జిందాబాద్ కార్మికుల శ్రామికుడు
జిందాబాద్,! జిందాబాద్ జిందాబాద్ పేదల పెన్నిధి
జిందాబాద్!

**BANGARU**

వీళ్ళేంటా? దండేసి ఎత్తేత్తారనుకుంటే, తొక్కి
దండేసేలాగున్నారు

CLOSE CUTS AS CROWD GARLAND AND CARRIES LOKI.

Bangaru is left messed up in the huddle with dishevelled hair, stained clothes, umbrella twisted back and suitcases crushed.

(CONTINUED)

**BANGARU**

(feeling awful)

అదే పార్టీలో ఆడికన్నా సీనియర్ నాయకుడ్ని కనీసం
గుర్తుకూడా పట్టకుండా పోతుంది జనతా జూశావా!
ఒకప్పుడు నేను పార్టీలో జేర్చినోడు, ఇప్పుడు నన్ను
పురుగులా జూసి పైదొలిగిపోతన్నాడు, ఆడికి బలుపంటావా
వాపంటావా?

**CHEBROLU**

వాపైతా అంత లావుగుండదు బావా, బలుపే

Chebrolu begins piling up the sarees lying on the floor.

**NARSING**

మీరు మాత్రం ఏంటండే? దెశాబ్దాలు పాటు అడ్డమైనోడికి
సీట్లిప్పిత్తూ కూనోకపోతే, మీరు తెచ్చుకోవచ్చుగదా
ఒకసారైనా ?

Narsing bends down to fix the umbrella.

**CHEBROLU**

పిచ్చి నాయాలా, ఆయనకిచ్చేవోడే వుంటే, ఇప్పిస్తూ ఎందుకు
గూసుంటాడ్రా? అవతల మనిషి జనతా కోసం డిల్లీలో
ధర్నాలు జేసొత్తే, ఈయన బనారస్ ఎల్లి పెళ్లానికి పొట్టు
సీరలు కొనుక్కొత్తన్నాడు, ఎవడేం చేత్తన్నాడో
తెలుస్కోలేసి ఈపీలా ఏటి జనాలు? పింగు మాలిన నాయుడికి
మల్లీ రెండు పింగు మాలిన అస్సిస్టెంట్లు!

Narsing notice Bangaru looking down.

**CHEBROLU (cont'd)**

బావా నువ్వు దాటి పొయ్యావనుకున్నానే

Bangaru picks up his kanduva, dusts off, Narsing stands holding the twisted umbrella.

13 CONTINUED: (3) 13

**BANGARU**

అన్రా అను, నా వీపెనకాల నియోజకవర్గమంతా ఏం
కూస్తాందో అదే కూశావ్, నీదేం తప్పులేదు, దీనంతటికి
కారణం నేను కట్టుకున్న ఆ ముండేరా

Bangaru walks away whining.

**BANGARU (cont'd)**

ఖద్దర్ సొక్కా మీద గవ్వంత మర్యాద లేకుండా సివరికి
సీరలు మోసుకొచ్చే లెవిల్ కి దిగజార్చింది

Bangaru runs back, and throw the sarees away and walks blabbering.

**BANGARU (cont'd)**

థూ! ప్రజా నాయకుడు బతకాల్సిన బతుకా ఇది! ముందు నా
నాయకత్వమేందో దాని దగ్గర్నుంచే రెపైర్ జేసుకొత్తా!
బెజవాడ బంగారు నాయుడంటే అల్లరల్లుడులో రావు గోపాల్
రావు గాడు కట్టేసిన కుక్కలా పడుండటానికి

Chebrolu and Narsing stand by wondering Bangaru's ferocity.

**CHEBROLU/NARSING**

అహో, ఈ పులిసి పొయ్యిన డయిలాగులూ పెదరాయుడు
నడకలకేం తక్కువ లేదయ్యా, అక్కడ ఇంటికెత్తేనేమో
అక్కసేతిలో సివాట్లూ, సీపుర దెబ్బలు

Bangaru continues walking, non-stop this time.

**CEBROLU**

బనారస్ పొట్టు సీరలు, వందకు రొండు కొంటారండే?

CUT TO: LOKI IN CROWD

13a EXT. PARKING LOT - DAY : LOOKING FOR MITHRA 13a

Durga and the crowd lead Loki out of the station. Loki hands over the garlands to Dharmam.

(CONTINUED)

**LOKI**

మిత్రా ఎక్కడ?

**DHARMAM**

రాత్తిరి మన సుబ్బారావు మీదెవడో దాడిచేశాడండి

**LOKI**

అయితే?

Dharmam smirks like lord-krishna.

SOUND CUT TO:
COIN ON TABLE

14 EXT. TIFFIN CENTRE/STREET/WELD SHOP - DAY : GUDDU DOSA 14

Tight cut of Guna tapping coin on table, tiffin activities.

**GUNA**

రేయ్! ఎగ్గు దోశ చెప్పి ఎంత సేపయ్యిందిరా?

Tight follow of dosa pan, smacking on Guna's face as abuses the waiter.

**MITHRA**

అన్నా సింగిలెగ్గా డబులెగ్గా?

As Guna and his people resist, Mithra silences them in an instant with the dosa pan, cahses Guna across the street and kicks him into a welding shop. Mithra takes Guna under control, holding the welding rod near Guna's musch.

**MITHRA (cont'd)**

ముసలోళ్ళ మీదా ఆడంగుల మీద కండలు తిప్పే ఎదవకి
మీసాలెందుకురా లిప్పి నాకొడకా?

Guna screams as Mithra takes the weld near.

SOUND CUT TO:
BAR

15 INT. BUCHI NAIDU'S BAR - DAY : MITHRA ESTABLISHMENT 15

(CONTINUED)

15 CONTINUED: 15

TILT UP FROM MULTIPLE FEET CLIMBING STAIRS.

Mithra drags Guna upstairs masked and tied in a shirt (police style). Buchi Naidu looks up as Mithra enters his bar, a follower floors a couple of bar workers running with empty bottles. Mithra seats himself facing Buchi Naidu and unmasks Guna, pulls the beer glass from Buchi Naidu and hands it over to Guna who empties the glass in a gulp and looks at Buchi Naidu with a huge burp, Mithra lights a cigarette.

**GUNA**

**(recites like a bond)**

అన్నా, ఇప్పుడు ఈ అన్న చెప్పేదేంట్రా అంటే, న్యాయంగా,
ధర్మంగా, సట్టపరంగా బిల్డింగ్ ఓనర్ మన ఏదూటి సుబ్బా
రావు గారైతిరీ! గుమ్మడి బుచ్చి నాయుడైన మీరు పదేళ్ళ
కిందట బాండ్ రాసుకుని బిల్డింగ్ మీదకి లీజ్ ఎంటర్
అయితిరీ! అయిన కాడనుంచి లైట్లు డిం చేసి అన్యాయంగా,
అధర్మంగా సట్ట ఇరుద్దంగా ఎదవ పనులు జేస్కుంటూ
రోజుకి ఎంతలేదన్నా లక్ష రూపాయలు సంపాదిస్తుంటిరీ!
గత మూడేళ్ళుగా మీరు పేరబెట్టిన బాడుగ రొక్కాన్ని
వసూలు చేసుకోడానికి ఆయన పంపిన లాయర్ నోటీస్ ని
ఖాతరు చెయ్యకుండా, మాంసం కుడా ముట్టుకోని మనిషి
మీదకి పచ్చి మాంసం గతికే నాలాంటి రౌడీల్ని తోలడం ఏ
కోర్టులో న్యాయం అన్నది అన్నగారి ప్రశ్న!

**GUNA (cont'd)**

ఇదీ నాకు మార్కెట్లో జరిగిన గీతోపదేశం, శార్జీ లేకుండా
పంచుకున్నా, ఎవన్నా సందేహాలుంటే
గురువుగార్నడుక్కోండి!

Guna gets up as Buchi Naidu and Mithra look at each other.

**GUNA (cont'd)**

ఇంతకూ సారాంశం ఏంటంటే, నెల నెలా బాడుగ గట్టొగ్గెయ్,
లేదంటే కొట్టు మూస్కుని దొబ్బెయ్! క్వార్టర్ మందు ప్లేటు
బిరియాని పోను నువ్విచ్చిన పదివేలు! న్యాయమైన రౌడీ
పనేదైనా ఉంటే కబురెట్టు బాబాయ్!

Mithra looks at Buchi Naidu under curly smoke rings.

(CONTINUED)

**MITHRA**

అజెండా అర్ధమయ్యిందా నాయుడో? ఒకే పార్టీలో ఉండుకుని
మన మద్దెనే గుద్దులాటలెందుకు చెప్పు?

Mithra gets up, pats on Buchi Nayudu's cheek and walks.

**BUCHI NAIDU (V.O.)**

**(distant)**

అజెండాలో ఇంకో విషయం అర్ధం కాలేదురా, ఇంతకు నువ్వు
ఎమ్మెల్లే గాడి కొడుకివా? ఆడి పెళ్ళాం కొడూకువా అనీ?

Mithra comes back, holds Buchi Naidu's ears, bend him back over the chair and leans onto his face.

**MITHRA**

సీన్ లో నీకర్ధం కావాల్సింది నా ఫామిలీ హిరార్కీ కాదురా!
రేప్పొద్దున టిఫిన్ టైం కి బాకీ తీర్చుకుంటే సీటు కింద
మిగిలేది బారా లేక బూడిదా అని, అల్పానందంతో నాలిక
ఎటు బడితే అటు పారేసుకున్నావంటే, మెడకు జుట్టుకుని
సస్తావ్ నా కొడకా!

Mithra pushes Buchi back onto the table as the plates break into pieces. As Buchi Naidu address his wound, Mithra lights a cigarette, walks out in style with followers.

CUT TO: KOBBARI BOMDAM

16 EXT. BENZ CIRCLE - DAY : PRESS & RING ROAD 16

Loki issues 'kobbari bondams's for the fasting people. Cuts of 'palaka' and dances as some reporter swarm onto Loki, Mithra halts jeep and wait smoking.

**REPORTER1**

సార్, స్టే తెచ్చినంత మాత్రాన **granite** భూముల సమస్య
పరిష్కారమౌతుందనుకుంటున్నారా ?

**LOKI**

ఆ ప్రశ్న కాంట్రాక్టర్ బాసి రెడ్డిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని అడగండి

(CONTINUED)

**REPORTER2**

**governement** ఇచ్చిన జీవో సి **challenge** చెయ్యడంలో మీ ధీమా ఏంటి**?**

Loki calls him forward.

**LOKI**

మొన్నామద్ది మీ బావ యాభై సెంట్లు స్థలం కొన్నాడు ఎంతక్కొన్నాడు**?**

**REPORTER2**

**(silent)**

**LOKI**

అందరికీ తెల్సిందే చెప్పూ

**DURGA**

అరవై లక్షలు

**LOKI**

జీవో ప్రకారం వీళ్ళకొచ్చే లెక్కెంతా**?**

**DURGA**

తొంబై వేలు

**LOKI**

తమ్ముడూ! దౌర్జన్యానికీ కూడా హద్దులుంటాయ్. అవి మీరినప్పుడు దౌర్జన్యమే ఓడిపోతుంది

Loki tend to move through the crowd.

**REPORTER2**

గవర్నమెంటు దాదాగిరి చేస్తోందని తప్పు బడుతున్నారా**?**

**LOKI**

తప్పులు పట్టడానికి మన దేశంలో గవర్నమెంటే లేదంటున్నాను దాదాగిరి తప్ప

(CONTINUED)

16 CONTINUED: (2) 16

Loki walks towards Mithra, a mercedez stops in front, driver gets out, bows in front of Loki.

**DRIVER**

బాసిరెడ్డిగారు నాష్టాకి రమ్మనారండి

**LOKI**

ఇవ్వాళ మా ఇంట్లోనే **menu** బావుంటుంది. మీ రెడ్డీగార్నే
రమ్మను

Loki walks off, Durga and the crowd spontaneously attack the merc leaving it totally disfigured in an instant. Loki looks back at the punctured tires, broken windows and looks at Durga.

**LOKI (cont'd)**

అన్ని రోగాలకీ ఒకటే మందట్రా**?** సేతులెనక్కి సెట్టి నోటితో
మాట్లాడ్డం తెలుసుకోండి

**DHARMAM**

సీమ సిన్మాల జెనరేషన్. సివిల్ మేనర్స్టే ఉంటయ్.
ఎక్కండి!

Loki nods disappointed and gets into the Sumo.

**DURGA**

**(pulls the driver aside)**

రోయ్. మీ అయ్యగోరు నాష్టాకొచ్చాడే అనుకో. అక్కడ
పగిలేది కారు కాదు. అర్ధమయ్యిందా**?** మర్యాదగా మా
పొలాలకి చుట్టూ పలికే రేటు జెల్లించుకోమను. లేదంటే
మంగంపేటెల్లి ముగ్గురాళ్ళేరుకోమను

Driver runs away from the crowd.

CUT TO: SUMO

17 EXT. CAR - DAY : LOKI & MITHRA 17

Loki reads newspaper as Mithra talks on the phone holding cigarette on one hand, Bhasha drives.

(CONTINUED)

MITHRA
అవసరం లేదు. నేను మాట్లాడాను. నువ్వెళ్ళి జేయీసి కలువు

Mithra hangs the phone and throws out the cigarette.

LOKI
పబ్లిక్ లో మర్యాదకోసమైనా సిగరెట్ కట్టెయ్యొచ్చు కదరా?

MITHRA
సిగరెట్ కీ మర్యాదకీ **scientific** గా ఏం లింక్ లేదంట నాన్నా. చిన్నప్పట్నించి నువ్వు నా ముందు తాగబట్టే ఇలా తయారయ్యాను. హీరోయిజం పండుద్దని!

LOKI
ఏడ్చావ్! పొద్దున్నే రోడ్డు మీద పడి ఫైటింగు జేశారంట. ఏంటి సంగతి?

Mithra peeks into the paper.

MITHRA
ఇప్పుడే కదా కొట్టింది. అప్పుడే అచ్చయ్యిందా?

LOKI
ఎమ్మెల్లే కొడుకు జనాల్ని కొడితే పేపర్ న్యూస్ కన్నా ముందు ఎస్సెమ్మెస్ న్యూస్ అవ్వుద్ది

Loki pulls out the cigar and cuts the tip with a hand cutter.

LOKI (cont'd)
ఇలాంటి చిల్లర పనుల్లో నీ చేతులు పెట్టకు. దానికోసం పుట్టిన మనుషులు వేరు!

Loki looks at Bhasha and turns back to the paper, Mithra pulls the cigar from Loki and throws it out.

MITHRA
సిన్నా చుట్టలు మాని సిగిరెట్లు తాగమన్నానా? **health** కి మంచిది కాదు

Cigar on the road.

(CONTINUED)

**LOKI**

పొళ్ళూడగొట్టుకోడానికి ఏర్పాటైతే ఏంటో?

JEEP PASSING BY.

CUT TO: RAISING SHAMYANA

18 INT/EXT. HOME/FRONT OFFICE - DAY : OUTER RING ROAD 18

Jeep halts in the drive way, Loki notice people busily decorating the front yard under a shamyana.

**LOKI**

షామ్యానాలేంట్రా? నువ్వు కూడా మీ అక్కలాగే నోటీస్
ఇవ్వకుండా పెళ్ళి జేసుకుంటున్నావేటీ?

Mithra walks to lend a hand in erecting the shamyana.

**MITHRA**

నేను చేస్కోబోయే మోడల్ కింత కలర్ అవసరం లేదులే,
అది పెళ్ళికి కూడా బికినీలో వచ్చుద్ది!

**MITHRA (cont'd)**

(with workers)

రేయ్ ! ఆ గుంజని దారికడ్డం పాతారేంట్రా? అటేపు మార్చండి!

**DHARMAM**

తమరి వయసు గుర్తు చేద్దామనండీ అరేంజిమెంటు

**LOKI**

అంటే ఇ మునలి కుక్కనప్పుడే రెటైర్ కమ్మంటున్నారా?

**DHARMAM**

(follows)

ఇంచు మించు! కుర్రాడు ఇప్పటికే జనాల్లో డీప్ గా
నాటుకుపోయాడు, క్రిష్ణా రామా అని భజన చేసుకోకుండా
ఇంకా ఎందుకండే మీకు రాజకీయాలు?

People giggle as Loki enter his office room, Mithra follows Loki inside.

CUT TO: BASI REDDY

18a INT. LOKI OFFICE - DAY : BASI REDDY ON RING ROAD 18a

BASI Reddy is waiting in the office room along with Chinna and Dinesh, Loki turns serious.

**BASI REDDY**

వందనాలు ఎమ్మెల్లే గారు! అచ్చం ఆంధ్రకేసరిని జూసినట్టుండాది,

Mithra closes the door.

**CHINNA**

**(introduces)**

డాడీ, ఈయన బాసి రెడ్డి అని పెద్ద కాంట్రాక్టర్, మిమ్మల్ని కలవాలంటే తీసుకొచ్చాను

**BASI REDDY**

సాల్లేవయ్యా సక్కిలిగిలి! మీ నాయిన పంచాయితి పీటమీద కూకున్నప్పట్నించి పరిశయం నాకు, రొండు టర్మ్లు రూలింగ్ లేకుండా సైడ్ అయినంత మట్టుకే మర్సి పోతామా ఏందే**?** ఏమంటావ్ లోకమో**?** కాలేజిలో మీ వోడు మా వోడు బలే ప్రెండ్స్ అండే! నాయినలాలారా, మీరు బయిటికి బొయ్యి కారం బోర్డ్ ఆడుకోబోండి!

Chinna leaves the room with Dinesh, maid walks in with tea, Loki trims the cigar tip and settles down in his chair as Mithra stands leaning by the door. BASI Reddy sits across.

**BASI REDDY (cont'd)**

ఎంది లోకమో, నాగబూషణాన్ని జూస్నట్టు జూస్తుండావో**?** **granite** భూముల మీద నీ తాత్కాలిక విజయానికి నా అభివాదం! సెప్పుతో గోట్టినా చింతామనే గతన్నట్టు రాజీకొచ్చినాలే!

BASI Reddy looks at Mithra, rolling the paper weight.

(CONTINUED)

18a CONTINUED: 18a

**BASI REDDY (cont'd)**

అబ్బికేంది కారం బోర్డు అలవాటు లేదా?

Mithra greets with a grin, Loki lights the cigar.

**LOKI**

వాడు నేర్చిన ఆటలు పేరు రెడ్డి

**MITHRA**

(clears throat)

వచ్చిన పనేంటో జెప్తే, ఆగిపోయిన టైం మళ్ళీ కదులుద్ది!

Mithra lights cigarette as BASI Reddy stares at him and Loki.

**LOKI**

(understandably)

సిగరెట్ కీ మర్యాదకీ scientific గా లింక్ లేదంట రెడ్డే

**BASI REDDY**

□, బిడ్డసి శానా ముచ్చటగా పెంచినావ్ నాయిడో!
నాలోంటోళ్ళ కొంపల మీద సిప్పులు బోస్తన్నావ్, ఆ మట్టుకు
ఫాలోయింగ్ లేకుంటే కష్టంలే!

**MITHRA**

గుడిసెలు పీకి కొంపలు కడ్తున్నావ్, కాలిన కడుపులు
కాలుత్తయ్ గద రెడ్డే? system balance అవ్వొద్దూ

**BASI REDDY**

కంప్యూటర్ శతాద్దెంలో పుట్టి నక్సలిజ్మ మాట్లాడతావేంది
నాయినా? ఏ దేశం బొయ్యినా పాలించే ఇజమల్లా ఒక్కటే,
దొరికినోడు దొరికినంతా దొబ్బుకుతినే ఇజం!

**MITHRA**

(retorts with same accent)

అయితే నువ్వు బొయ్ ఆ పని మీదుండరాదో, మాతో కూసోసి
యమగోల జేస్తాండావో!

BASI Reddy looks at Loki who shrugs with a smirk, BASI Reddy springs up and looks at Mithra.

(CONTINUED)

**BASI REDDY**

పంచాయితీ బోర్డ్ ప్ర్యాస్ ల కాడ సించి **prime minister**
పియ్యేల దాకా అడ్డమొచ్చిన గాడిదనల్లా మేపి తెచ్చుకున్న **G.O**
రా ఇది, ఐదొందలెకరాల **granite** కి గండి బెట్టి సొక్కా
దులుపుకుంటా దిగినాడు మీ నాయిన! ఆపిళిస్తే ఎలక్షన్ లు,
ఆయినెంత గాంధీ ఏసమేసినా నోటు రాలందే వోటు రాలదు
నాయినా!నా పుట్ట మీద నుంచి కాలు తీసి **matter** సెటిల్ జేస్తే,
ఆ నోట్లేవో నేను రాలుస్తా! ముదురు నేత పిల్ల నేత
సిమ్మళంగా ఆలోసించండి!

Reddy turns to the door, Mithra pulls out a file from table.

**MITHRA**

రెడ్డే

Mithra throws the file at Reddy's feet.

**MITHRA (cont'd)**

నువ్వు రాలుస్తానన్న నోటేవో ఈ సెటిల్మెంట్ ప్రకారం రాల్చు,
ఓట సంగతి మేం చూసుకుంటాం

BASI reddy looks at people through the window who are peeking anxiously from outside, BASI Reddy looks at Loki.

**BASI REDDY**

కొడుకు శానా పదునుగుండాడడయ్యో, పదును తప్ప
పలుకు దెలీసి వయసు! బద్దరంగా వరలో బెట్టుకో!

BASI Reddy looks serious at Mithra.

**BASI REDDY (cont'd)**

పిల్ల పొకురు మీదుండావ్, ఆటలో నేర్పుకోవాల్సింది శానా
ఉండా ది, తగ్గు! మాది మంగంపేట నాయనా! ఆకులు
రాలకుంటే కొమ్మలూ, కొమ్మలు తెగకుంటే వేర్లూ
నరుక్కుంటా బోతాం!

BASI Reddy leaves the room, Mithra and Loki look at each other with a smirk, turns attentive to the huddle outside.

SOUND CUT TO:
FRONT YARD

18b EXT. LOKI HOME - DAY : BASI REDDY ABUSED 18b

Durga and his people mush around and beat BASI Reddy with chappal.

**DURGA**

ఇంకెన్ని కోట్లు సంపాదిస్తావురా? మీదేసుకుని
తగలడతావంట్రా దొంగ నా కొడకా? లేబరోడి సెప్పు దెబ్బ
తిన్నోడెవడూ బాగు పడ్డు, పురుగులు పడిసస్తావ్,
పురుగులు పడి సస్తావ్ నా కోడకా!

Mithra rushes out.

**MITHRA**

(yells)

దుర్గా

Durga holds back, BASI Reddy wipes his face and gets into the jeep with a wicked look.

**MITHRA (cont'd)**

ఇలాంటి మనుషుల్ని చెప్పుతో కొట్టాలంటే ఢిల్లీదాకా తీరుండి
లైను, కొట్టుకుంటూ పోతావా?

**DURGA**

దొరికినోడ్ని కొట్టుకుంటా మండే

Durga mums up looking at Mithra's furious eyes.

CUT TO: SAVITHRI

19 INT. LOKI HOME - DAY : HOME 19

Savithri walks towards dining table carrying gaarelu. Golie is busy eating and reading.

**SAVITHRI**

అప్పుడే మింగుతావేంట్రా? ప్రసాదం తెచ్చే వరకు
ఆగమన్నానా?

(CONTINUED)

19 CONTINUED: 19

**GOLIE**

ప్రసాదం ఎప్పుడు తింటే ఏముంది అంటే? స్వర్గంలో మీకన్నా రొండడుగులు ఎనకుంటానంతేగా?

Golie grabs a handful of gaarelu.

**SAVITHRI**

కాస్త నెమ్మదిగా మింగు! గొంతున పడి పోతావ్!

Mithra joins table.

**MITHRA**

ఆడు పుట్టిందే మింగడానికి, రూల్సు పెడితే **workout** అవదమ్మీ

**GOLIE**

అలో! ఒకపక్కన అరగదీసి సదూకుంటున్నాం ఇక్కడ. నీలా డ్రాప్ అవుట్ బేవార్స్ అనుకుంటున్నావేటీ?

Mithra smacks on Golie's head, Dharmam stops bye.

**DHARMAM**

(graceful)

బాబూ, భొంచేసి తరువాత చదువుకోవచ్చు కదా? ఏకాగ్రత దెబ్బ తింటుందేమో!

Golie folds the book and looks serious at Dharmam.

**GOLIE**

నేను చదివేదేమన్నా **clerk exam** కా? రొండు లక్షల మంది రాస్తే రొండు వేల మంది పాసయ్యే అయ్యేయెస్! అంటే తినేప్పుడు, కూసునేప్పుడూ, పోసుకునేటప్పుడు సదువుతానే ఉంటాం!

**MITHRA**

అంతేగాని మిగతా అప్పుడు సదవం

**GOLIE**

నువ్వు మా న్కోబే! **bloody political dog!**

(CONTINUED)

Turns to Dharmam.

**GOLIE (cont'd)**

చూడు జనకా, ఇది సైంటీన్ సిక్ట్సీ సైన్ కాదు, సద్దెన్నం తిని,
పెద్దబాల శిక్ష పట్టగానె డిగ్రీలిచ్చెయ్యడానికి! పాసవ్వడానికీ
ఫైల్ అవ్వడానికి మద్దె ముద్ద ముద్దకీ మద్దెలో ఉన్న గాపే తేడా

Golie turns back to the book. Dharmam looks like a caricature and leaves the table.

**DHARMAM**

**but mine is a small doubt my dear son!** రెండు
వారాల్లో ఎక్జాం పెట్టుకుని ఇంకా రెండో పేజీలో ఉన్నావేంటి?

Golie flips to the rear of the book.

**GOLIE**

ఎనక సించి లెక్కెడ్తే ఎన్నో పేజీ?

Dharmam blinks.

**GOLIE (cont'd)**

రివిజన్ చేత్తన్నా ఇక్కడ!నా శీలాన్ని శంకించావంటే ఉత్తరం
రాసి ఆత్మ □త్య చేస్కుంటా చెప్తున్నా! ఎల్లి పని
జూ స్కోవయ్యా!

Dharmam walks away obediently. Mithra peeks into Golie's book.

**MITHRA**

**(subtle)**

**shadow** నావెల్ తోనే ఇంత బిల్డప్పా? మనిషివా, **WMD**
**Bush** వా? ఆయన్ని చూస్తే జాలేస్తోందిరా

**GOLIE**

**(flips paper)**

నాకు కూడా! ఇనేవోడు ఈపీ అయితే ఏనుగు కూడా
ఎలికాప్టర్ తోలుద్ది మరి

CUT TO: LOKI

(CONTINUED)

Loki comes out of shower drying his head, Chinna is playing Wii with Dinesh and Jitu.

**LOKI**

**(to Chinna)**

ఏంట్రా, ఇంకా కాలెజి స్టుడెంట్స్ తో తిరుగుతూ ఎలక్షన్లు నడుపుతున్నావంట**?**

**CHINNA**

వీడు నుంచుంటే నేను **campaign** చేస్తున్నా డాడీ

**LOKI**

వీడా బాసిరెడ్డి కొడుకు కదూ**?**

Chinna nods yes. Both of them get busy with the game.

**LOKI (cont'd)**

[illegible]! బావుందిరా, అబ్బా అబ్బా కత్తులు
దూస్తుంటే కొడుకులిద్దరూ మూతులు
రానోక్కడం! కాస్త లో క్లాస్ మనుషుల్తో కూడా **freindship**
చెయ్, ఆరోగ్యానికి మంచిది!

Loki throws the towel on Chinna's face to distract from the game.

**LOKI (cont'd)**

ఇంట్లో ఒకడు గాడి తప్పింది చాలూ, ఊరేగింపులు మాని
**next** ఏం చెయ్యాలో ఆలోచించు! సావిత్రీ, నాకూ భాషకూ
టిఫిన్ పంపించు

Loki walk towards stairs and greets Bhasha and Nadiya at the door.

**GOLIE**

అంకుల్ ఇందాక సిన్ను **D.A.B** అన్నాడు, పిసిపిచ్చిందా**?**

**MITHRA**

సీలా కొంటె పుస్తకాలు చదివే మేధావిసి కాదసీ!

Loki receives a file from Nadiya and flips through.

**LOKI**

**(kind smile)**

చాలా పెద్దమ్మాయివైపోయావే! సడన్ గా మీ నాన్న
వుద్యోగానికర్జీ పెడితే అసలు కాలేజిలో ఎప్పుడు చేరిందబ్బా
అంకున్నాను

**LOKI (cont'd)**

ధర్మం! అమ్మాయిని మన **hotel** కి మేనేజర్ గా **appoint**
చెయ్

Loki hands over the file to Dharmam.

**NADIYA**

**thanks uncle**

**DHARMAM**

అయ్యా మరిప్పుడున్న మేనేజర్ సంగతో**?**

**LOKI (cont'd)**

**(walk upstairs)**

పీకేసి ఇంట్లో అంట్లు తోమడానికి పెట్టుకో, తాగుబోతెదవ!

Loki goes upstairs followed by Dharmam, Bhasha walks Nadiya out with a carry bag. Mithra washes hands and get up.

**MITHRA**

ఇక గతికింది చాలు, లెగవరా!

**GOLIE**

రేయ్ !నువ్వింటికొచ్చిన మనిషితో సంస్కారంగా మాట్లాడడం
నేర్చుకో!

Mithra whistles for Chinna who is leaving home.

**MITHRA**

రేయ్ చిన్నా!

Mithra throws a key onto Chinna's face, Chinna catches, Mithra approaches with a hand towel.

**MITHRA (cont'd)**

**enjoy**, ఇవ్వాల్టి నుంచి **van** నీదే

(CONTINUED)

**CHINNA**

అంటే నీకు పొత్తై పోయిందా?

Mithra feels intrigued.

**CHINNA (cont'd)**

(elated)

**Just kidding!** ఈ **profile** లక్ష్మి సినిమాలో వెంకీలా ఉన్నావ్ రా, థాంక్స్!

Chinna hugs and kisses Mithra repeatedly.

**MITHRA**

ఆ కాలేజితో లింకులు తగ్గించుకో

**CHINNA**

లైటు తీస్కో, నీతులు నీకు ఆస్తులు నాకు అన్నట్టుంది సలహో, మనం చదివిన కాలేజ్ లో ఆ మాత్రం **legacy maintain** చేయ్యకుంటే **family** పరువు పోద్ది!

Mithra stands watching Chinna a bit concerned.

CUT TO: EXT HOME

19a EXT. LOKI HOME - DAY: 'BABUGAARU' 19a

Chinna walks out with Dinesh, a client is waiting.

**CLIENT**

బాబు గారున్నారండి?

**CHINNA**

ఏ బాబు గారండే?

Mithra walks out, client notices.

**CLIENT**

చినబాబు గారు

Chinna looks at Mithra.

(CONTINUED)

19a CONTINUED: 19a

**CHINNA**

మరి నేనేంటి?

Client winks, Chinna gets in the van and leaves as Mithra invites the client into the office.

SOUND CUT TO:
JEEP STOPPING

20 INT/EXT. VALLI HOME - DAY : VALLI 20

Mithra & Golie get off, notice Vikki crying relentlessly sitting in the doorway, half naked.

**MITHRA**

ఏంట్రా బుజ్జిగా, ఈధినబడి ఇప్పేసుకుని మరీ ఏడుత్తున్నా?

Vikki tardily gets up, turns around to display spanking marks on his bums.

**MITHRA (cont'd)**

ఎవరు? మీ అత్త కోతేనా?

Vikki nods yes, Mithra comforts.

**MITHRA (cont'd)**

ఆనుకున్నా అప్పుడే, మనిషా మాయావతా అది! ఇంతకు నువ్వేం
చేసావు బుజ్జి బంగారూ?

**VIKKI**

దాని స్కూటర్ **key** వాటర్ టాంక్ లో పడేసానూ

**MITHRA**

అంత మంచి పని చేశావా? ఏందుకేటీ?

**VIKKI**

ఇవాళ నాకు స్కూలొద్దు మావయ్యా?

**MITHRA**

క్రికెట్టా?

Vikki nods yes, Valli throws nikker out and yells.

(CONTINUED)

20 CONTINUED: 20

**VALLI**

తోలు తీస్తా పెధవా! వచ్చి సిక్కరేసుకో!

**MITHRA**

నా బుజ్జి కొండే! ఇలాంటి ఇడియాలెప్పుడూ పబ్లిక్ గా డిక్లేర్ చేతే వర్కవుట్ కావమ్మా! సద్దూ సప్పిడీ లేకుండా స్కూల్ కెళ్ళామా, టాస్ అయ్యే సరికి పొట్టట్టుకోని ఇంటికొచ్చామా అన్నట్టుండాలి, ఎల్లి సిక్కరేస్కోబో!

Vikki stops crying at once runs inside. Mithra looks up to notice Latha leaned into the tank struggling to find keys.

**MITHRA (cont'd)**

ఒసే సూర్పణకా! రావే కిందకి! పసి పిల్లోడి సిక్కరిప్పడం కాదే, దమ్ముంటే...**(interrupted)**

A flood of water rushes onto Mithra's head from terrace. Mithra looks up, Latha looks down with sorry feeling.

**LATHA**

సారీ బావా! **key** అందలేదూ, అందుకే నీళ్ళొదిలేశానూ

20a EXT. VALLI HOME TERRACE - DAY : THE KEYS 20a

(Jump Cut) Mitra appears in front of Latha.

**MITHRA**

ఆవునా పిల్లా**?** టాంక్ లో **key** అందుకోడానికి అన్ని నీళ్ళు వేస్ట్ చెయ్యాలా చెప్పు! అవతల మద్రాసులో బిందెకో ఖూనీ జరుగుతుంటేనూ!

Mithra turns the valve up, lifts Latha and drowns her upside down into the tank, pulls her out drenched as she comes out with key in hand.

**MITHRA (cont'd)**

ఇప్పుడు చూడు! టాంక్ లో నీళ్ళు మిగిలిపోయే చేతికి తాళం దొరికాపోయే

Mithra is suddenly distracted and baffled by Latha's figure.

20a CONTINUED: 20a

**MITHRA (cont'd)**

**(sparse and airy)**

వో, నువ్వింత **tight** ఫిగరా**?**

Latha screams, cries and chases Mithra on the terrace.

**LATHA**

థూ నా కాలెజి డ్రస్ పాడు చేసావు బండ సచ్చినోడా!

Latha chases, beats and floors him, Mithra kisses her mildly and feels guilty as she remains stunned.

**MITHRA**

సారీ పిల్లా, ఉడుకు మీద కాలు జారాను!

Latha becomes anime and furious.

**LATHA**

వామ్మో! వార్నాయనో ఇక నన్ను పెళ్ళెవడు చేసుకుంటాడురా
రేపిస్ట్ వెధవా!**?**

**MITHRA**

**(innocent tone)**

నేనలా వదిలేసే టైప్ కాదులేవే!

**LATHA**

అదే  కదరా నా ఖర్మ! ఈ అర డిగ్రీ వెధవని చేసుకుని
బతుకంతా ఎలా చావన్రా సామీ నేనూ**?**

**MITHRA**

**(relieved)**

□మ్మయ్యా, అట్లైతే లైట్ తీసుకో! **single kiss** తోబతకంతా
బస్ స్టాండ్ అయ్యిందనుకున్నాను

Latha chases Mithra down the stairs beating and screaming.

**LATHA**

సిన్నూ...

(CONTINUED)

**MITHRA**

ఇదిగో! ముద్దు మేటర్ పబ్లిక్ జేశావంటే గారంటీగా
నాకంటగడతారు. గమ్మున మూతి కడుక్కుని బట్టలు
మార్చుకోపో!

Mithra and Latha run downstairs.

20b EXT. VALLI HOME - DAY : BROTHER & SISTER 20b

Vikki greets with a smirk, Latha notice the scooter tires punctured, Vikki hides a screw driver in hand. Latha collapses and start crying at the same spot as Vikki. Valli walks with the school bag.

**VALLI**

వచ్చీరాగానే దాని మీద బడ్డావేంట్రా**?** నాకు **clinic** టైమైంది.
వీళ్ళని తీసుకెళ్ళి స్కూల్ లో డ్రాప్ చెయ్. దాన్నిగూడా!

**MITHRA**

స్కూల్ లోనా**?**

**LATHA**

అక్కర్లేదు! ఆ గూండాతో వెళ్ళడం కన్నా నే
ఆటోలో వెళ్తాను

Valli starts combing Nikki's hair.

**VALLI (cont'd)**

పళ్ళు రాల్తాయ్ మర్యాదలేకుండా మాట్లాడావంటే! నువ్వే
బొడ్డారేస్కుని తిరిగే రౌడీ రాణివి

**LATHA**

అవ్వోహో, తమ్ముడ్నొక్క మాటనగానే చిమ్మకొచ్చేసిందమ్మా
కోపం! అస్సలు డాబా మీద వాడేం చేశాడో తెలుసా నీకూ**?**

Mithra looks at her with a smile, Lathe further unnerved.

**LATHA (cont'd)**

ఆడ్ని చూస్తేనే నా వళ్ళంతా బొద్దింకలు పాకుతున్నాయ్

Latha walks inside helpless and furious.

**MITHRA**

అయితే లక్స్ కి బదులు బేగాన్ స్ప్రే వాడు

(CONTINUED)

20b CONTINUED: 20b

**VALLI**

ఎప్పటికైనా నీ ముక్కు పిండే మొగుడు వాడే పోవే

Latha bumps onto Ashok at the door.

**LATHA**

ఏరా**?** పొద్దున్నే పెరుగన్నం కట్టుకుని బయలుదేరావా**?**
చూశావా అక్కా తమ్ముళ్ళ దౌర్జనయం**?** ఆస్ట్రేలియా టూరెళ్ళిన
క్రికెటర్ లా ఉందిరా నా బతుకు!

**ASHOK**

**clinic** కి టైమౌతోంది తప్పుకోవే

**LATHA**

వాడికి తోడు ఈ పిల్ల కోతులు రెండు. ఏదో ఒకరోజు
చెప్పా చెయ్యకుంటా హాస్టల్ కెళ్లిపోతాన్రే నేను.

Latha spanks Vikki on her way, Vikki cries again, Mithra lifts Vikki & Nikki on both hands.

**MITHRA**

చుచుచూ పోసితే నాన్నా, అది చేసిన పాపాలకో బండ
మొగుడు దొరకాలని కోరుకుందాం. మనం స్కూలు కెళ్లి
సదూకుందాం పద

**LATHA**

**(cries from inside)**

నేనూ వస్తున్నా ఆగూ!

Mithra smiles and halts, Valli hands in a bag to Mithra.

**VALLI**

ఇదిక్కడికి రావలసిన సారె కాదు! రాని మనిషికి పేరంటం
పెట్టి ఆకూ వక్క వేస్ట్ చెయ్యొద్దని చెప్పామెకి

**MITHRA**

కనీసం ఆ పిలుపు దేనికో చూశావా**?**

Valli walks back to the car as Ashok waits.

(CONTINUED)

VALLI

చూశా! అయినా కూడా పిసిరి కొట్టకుండా సంస్కారంగా
చెతిలో పెట్టా! ఆ ఇంటికీ నాకూ మిగిలిన బంధం ఒక్కటే.
నువ్వు! life లో ఇప్పటిదాకా జరిగిన డ్రామా చాలు. extra
సీన్ లొద్దని చెప్పు!

Mithra looks at her in despair as she drives away car.

CUT TO: JEEP

Mithra finds Golie leaning on the jeep, posing for Saira talking'peter' aloud.

GOLIE

అసలు russian revotion ఎలా start అయ్యిందంటేరే. 1817
లో బోల్షవిక్కులందరూ జార్ల మీద తిరగబడ్డార్రా! ఊరగాయ్
జార్లు కాదురా సీయబ్బా. Russia లో రాజుల్నే జార్
అంటారు!

MITHRA

తప్పుకోరా! నీ సెల్ నా దగ్గరుందే. ఎలా మాట్లాడుతున్నా?

Golie feels punctured in front of Saira, Mithra seats and buckle up kids.

MITHRA (cont'd)

sorry. act చేస్తున్నావని తెలీదురా నాకు

Mithra gets in the jeep as Golie follows disappointed, Latha runs in with lipstick and hops in.

LATHA

ఇదిగో ఆగమన్నానా

SCUT TO: JEEP ON ROAD

21 EXT. SCORPIO/ROADS/BUS STOP - DAY : JOY RIDE 21

(CONTINUED)

21 CONTINUED: 21

LATHA IS BUSY WITH MAKEUP, VIKKI EATS ICE CREAM AND LOOKS AT GOLIE.

**GOLIE**

ఎంత అందంగా తింతున్నావ్ రా! ఒరే విక్కీ! ఇన్నోజులుగా బీటేస్తున్నానే, ఒక్క సారన్నా సాయిరా నా గురించి అడగలేదా?

**VIKKI**

అడిగింది

**GOLIE**

ఏమనీ?

**VIKKI**

రోజూ మీ ఇంటి ముందు నుంచుని ఇటేపు ఆంటెన్నా తిప్పుతున్నాడే ఆ ముట్టి ఫేసేం జేస్తుంటాడూ అని!

**GOLIE**

IAS రాస్తున్నానని చెప్పావా?

**VIKKI**

ఊహూ, IAS రాస్తున్నానని చెప్పమని చెప్పాడూ అని చెప్పా!

Golie feels restrained anger.

**GOLIE**

గుద్దానంటే, అస్సల్ హెల్పింగ్ టైపే కాదురా నువ్వు

**LATHA**

హలో, ఇక్కడాపు మా ఫ్రెండ్స్ సెక్కిచ్చుకోవాలి

Mithra stops the jeep in the bus stop.

**MITHRA**

ఫ్రెండ్సా? డ్రెస్సులు చూస్తే బెల్లీ డాన్సర్స్ లా ఉన్నారూ

Latha slaps Golie.

(CONTINUED)

**LATHA**

నీకు **fashion sense** లేకుంటే మూస్కుని కూర్చో!

**GOLIE**

బిన్ లాడిన్ అటాక్ చేస్తే, సద్దాం మీద బాంబేసినట్టుంది,
ఆడంటే నన్ను పీకుతావేంటి**?**

Latha's friends get into the jeep.

**LATHA**

[illegible] భానూ, [illegible] ఇందూ!

Golie drools at their flashes, Mithra slaps to distract.

**MITHRA**

అట్ట సూత్తావేంట్రా**?** పక్కన పిల్లలున్నారనే **sense** లేదా**?**

**GOLIE**

**(controlled anger)**

ఒరేయ్! అమ్మాయిలున్నప్పుడు నా మీద**excess**
చెయ్యొద్దన్నానా**?**

Vikki slaps Golie.

**VIKKI**

**(slaps Golie)**

మొ[illegible]ం మీద ఎంగిలి పడాకుండా మాట్లాడమన్నానా**?**

Golie looks at Vikki feeling breathless and angry.

**GOLIE**

సీను సీనుకీ నేను కామెడీ అయిపోతన్నాన్రా మీకూ, మడ్డర్
జేసిపారేస్తె ఏమనుకుంటున్నారో

Golie pauses looking at girls in the mirror.

**BHANU**

**(leans forward)**

ఏంటే మీ డ్రైవర్ కూడా ఇంత పదునుగున్నాడు**?** కొంపదీసి
వీడేనా నీ బావ**?**

(CONTINUED)

**LATHA**

కాదు, వీడు నాకు లైనేస్తూ అప్పుడప్పుడూ రైడిస్తుంటాడు, కావాలంటే మీరు **try** చేసుకోండి! అదిగో ఆ పక్కనున్న కేబీజి కుడా **free** నే

Girls laugh, Golie is lost staring at the grils.

**VIKKI**

ఆళ్ళు గేలి చేస్తుంటే, నీకు కోపం రావట్లేదా**?**

**GOLIE**

ప్రస్తుతం నా **brain** కంత **processing** పవర్ లేదురా!

**LATHA**

**(irks Mithra)**

▯లో! ముసలి నక్కలా ఆ తోలుడేంటి బాసూ! కొంచెం స్పీడ్ తెచ్చుకో లైఫ్ లో! మా కోసం అక్కడ **boys waiting**, కాలానికి తగ్గ స్పీడ్ లేదే కుర్రాడిలో

**BHANU (R V MIRROR)**

పాపమే, చూడడానికి పప్పు సుద్దలా ఉన్నాడు

**LATHA (R V MIRROR)**

పప్పు సుద్దలా ఏంటి, పప్పే **(laughs)**

Mithra and Vikki look at each other in slow motion, Vikki and Nikki wear the seat belts understandably.

SQUEAKING WHEELS, CUTS OF GEAR SHIFTS, TIRE SCRATCHES ON ROAD, CAR RUSHING AT HIGH SPEED.

CUT TO: COLLEGE ENTRANCE

22 EXT. COLLEGE - DAY : SPEED EFFECT 22

A LONG SHOT OF THE JEEP IN FRONT OF COLLEGE WITH A HUGE TRAIL OF DUST BEHIND, HARD STOP AT THE ENTRANCE.

Everyone in the car is in a state of shock, thumping heart-beat, Vikki and Nikki are stuck to Mithra like bugs, Golies hands by the roof. Latha and friends get off the jeep in a trans.

**MITHRA**
పిక్కప్ ఎన్నిగంటలకేటి మర్దలా?

Latha draws blank, waves no from behind and walks in.

**GOLIE**
బావా! వీళ్ళు మళ్ళీ నీ జీపెక్కుతారంటావా?

**MITHRA**
డాటే! దీనికి కాలేజిలో ఎవడో బీటేత్తన్నాడ్రా అందుకే
మనతో అంత లెపిల్ బీకుతోంది ఎల్లి తేల్చుకుందాం పద

Golie laughs like a quail.

**GOLIE**
[illegible]రోలా ఉన్నాకూడా ఎదవ అను మానాలు తప్పవేం

**VIKKI**
మావయ్యా నా స్కూలు!

Mithra picks Nikki and walks in.

**MITHRA**
ఇంకా స్కూలేంట్రా? ఏకంగా కాలేజిలో చేర్పిత్తా పద

CUT TO: CAMPUS

22a INT.COLLEGE - DAY : TEASE 22a

Latha straightens her walk and styles up, some beggers at the gate change shirts, wear coolers and stand by the gate looking at her. Students playing cricket at the center of campus, drool around her, batsmen gets bowled looking at her.

(CONTINUED)

**BATSMAN**

**miss college site** లో వున్నప్పుడు **ball not count** అని
తెలీదా నీకు**?** మళ్లీ ఎయ్!

Latha walks across proudly greeting everybody

**MITHRA**

దీని **oxygen** అంతా కాంపస్ లో ఉందిరా, ఇక్కడ
**puncture** అయితే గాని బలుపు తగ్గదు

Mithra pulls Vikki and Nikki, whispers and drives them after Latha, grabs the harmonium and mouth organ from a couple of beggers at the entrance.

***KIDS***

***(hug her)***
*మమ్మీ, మమ్మీ, మమ్మీ మమ్మీ*

*Cricketing boys turn around shocked, batsman is bowled again.*

***KIDS (cont'd)***
*ఈరోజు డాడీతో కలిసి జూ కెల్దాం మమ్మీ*

***LATHA***

***(beats them up)***
*ఏయ్, ఎవర్రా మమ్మీ? స్కూల్ కెళ్ళకుండా*
*ఇక్కడేం పని మీకు?*

***BOYS***

***(wonder)***
*వామ్మో ఇద్దరు పిల్లల తల్లా ఇది? దీన్ని మిస్*
*కాలెజ్ చేసి పెద్ద వీపీ లయ్యాం కదరా*

*Students mumble around Latha.*

23 INT.COLLEGE - DAY : SONG 2 - BEDARO 23

As Latha turns around, Mithra sings. (Song2 - Y2K kaalaMlO)

***LATHA***

***You bloody moron*** *పొద్దున చేసింది చాల్లేదా?నిన్నూ*

***GOLIE***

*చెల్లెమ్మా చెల్లెమ్మా వదిలెయ్యవే,!పదో క్లాస్ లోనే బావతో*
*లేచిపోయావ్!మళ్ళీ ఎవడితో లేచిపోతావో అనిబావ కంగారు*
పడ్డం లో *తప్పేంటి?*

(CONTINUED)

23 CONTINUED: 23

Latha grabs cricket bat and chases Golie.

**LATHA**

పోరంబోకి వెధవ. నీ మొహం చూస్తే నా అన్నలాగా వున్నావురా?

Latha chases Mithra, Golie and kids out of the campus.

CUT TO: LOKI & MIRROR

24 INT. LOKI HOME BEDROOM2 - DAY : PELLI KODUKU 24

Loki turns around from mirror wearing a Dhoti.

**LOKI**

ఇప్పుడేమంటార్రా?

**DHARMAM**

అబ్బబ్బబ్బా, ఉక్కు మనిషి వల్లభాయ్ పటేల్ లా ఉన్నారండి!

Mithra reaches out to the hanging dhothi.

**MITHRA**

ఎంటీ? ఆయనకూడా ఇలానే తోకుండేదా?

**LOKI**

నువ్వాగరా, ఆ మాత్రం పంచ కట్టు తెలియకుండానే ఇంత నాయకులమయ్యామా? ఇప్పుడు చెప్పు!

Mithra looks affectionate, Loki looks back and feels liks he is missing something.

**MITHRA**

పెళ్ళి కొడుకులా ఉన్నావు నాన్నా?

Loki looks at Chinna and feels uncomfortable, takes off the kanduva, sits on the sofa feeling reluctant and dense.

**LOKI**

ఇదంతా అవసరమంటావా?, నామోషిగాఉందిరా

Mithra walks close to Loki.

(CONTINUED)

24 CONTINUED: 24

MITHRA

చెదిరిన కుటుంబం కోసం సడీ సందడి లేకుండా ఒకసారి
పెళ్ళికొడుకువయ్యావ్, ఈ సందడి నీ కోసం నాన్నా, నీ
సిండు జీవితం కోసం! తలెత్తుకుని □ందాగా దిగిరా!

Loki looks up at Mithra and collects himself.

CUT TO: LOKI ON STAIRS

24a INT. LOKI HOME - DAY : SASHTI PURTHI 24a

Loki walks down the stairs followed by Mithra and Chinna as panthulu waits reciting manthras in the hall, gets seated.

PANTHULU

అమ్మగారు రావచ్చు

LADIES

ఇందాకట్నుంచి తలుపులు కొడుతున్నాం, ఉలుకూ
పలుకూ లెదండి

DHARMAM

□! సిగ్గుపడుతున్నట్టున్నారు, పోనీ మీలో ఎవరన్నా
కూర్చోండమ్మా? ఆయనేం సిగ్గు పడడు

As Mithra walks towards the bed room a bit worried, Dharmam pushes one of the maids in front making fun.

MAIDS

కావాలంటే మీరే కూర్చోండి

DHARMAM

నేను కూర్చుంటే ము□ూర్తాలే మారిపోతాయమ్మోవ్!

People laugh intermittently in the back as Mithra opens the door and finds the room empty, turns around a bit uneasy.

(CONTINUED)

24a CONTINUED: 24a

**DHARMAM (cont'd)**

**(distant)**

ఏంటయ్యా, పెళ్ళికొడుకు నచ్చలేదా? ఆ విషయం మాకింత లేటుగానా చెప్పేది?

Everyone laughs, Loki looks serious.

**LOKI**

ధర్మం! **(looks at priest)** పంతులూ మంత్రాలాపు!

Panthulu turn silent, Loki gets up and walk upstairs as people wonder, Chinna seriously walks to Mithra.

**CHINNA**

**good try** రా, కానీ అరవ సినిమాలా కొంచెం **effect** ఎక్కువైంది! జీవితంలో కొన్ని తీగల్ని కదపకుండా ఉండడం మంచిదని తెలుసుకో!

Mithra stands disappointed as Chinna walks out.

CUT TO: WATER GLASS

25 INT. VALLI HOME DINING - DAY : DENIAL FOREVER 25

